జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శనివారం | 4 | జులై | 2026 ◆ పేజీలు : 4



## మండలంలో పలు గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కారేపల్లి, జూలై 3, ప్రజాజ్యోతి: సింగరేణి మండలం లో మొత్తం మూడు గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు అయినాయని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామం పంచాయతీ ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ కుమార్తె వివాహానికి శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ బస్వపురం నుంచి కారేపల్లి బీటీ రోడ్డుకు మూడున్నర కోట్ల రూపాయలు, రేగులగూడెం

మిగతా 2 లో...



# సత్తుపల్లిని పచ్చల హారంగా తీర్చిదిద్దుతాను

## ఎమ్మెల్యే మట్టా రాగమయి

- ఆశా స్వచ్ఛంద సేవ సంస్థల కార్యక్రమాలు అభినందనీయం... కలెక్టర్ దివాకర్ టిఎస్
- వన మహోత్సవంపై వేలమంది విద్యార్థులతో మహా ర్యాలీ

సత్తుపల్లి జూలై03 (ప్రజాజ్యోతి) సత్తుపల్లిని పచ్చల హారంగా తీర్చిదిద్ది,పర్యావరణాన్ని కాపాడతానని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దంపతులు వారి కుమార్తె ఆశ స్వచ్ఛంద సంస్థ తరఫున 77వ వన మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని జేవియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, డి.ఎఫ్.ఓ అనూస్ అగర్వాల్ హాజరైనారు. ఈ కార్యక్రమానికి వేల మంది విద్యార్థులు,భారీ ర్యాలీతో, జండాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకున్నారు. కలెక్టర్,ఎమ్మెల్యేలకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆశ స్వచ్ఛంద సంస్థ తరఫున ఇంత భారీ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని, విశేష ఆదరణ కలిగినారని, కొన్ని సంవత్సరాల నుంచి ఆశా పేరు మీదుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నడుపుతున్నారని, విద్యార్థులకు ఉచితంగా వైద్యం అందించడం, కొంతమంది విద్యార్థులను చదివించడం గొప్ప విషయమని, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయటం వారు చేసే కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. గ్రీనరీ విషయంలో ఇప్పటికి 24% మెరుగుపడిందని, ముందు ముందు కూడా ఇంకా మంచిగా ఈలాంటి కార్యక్రమాలు చేస్తే రాబోయే తరాలకు మంచి పచ్చదనాన్ని అందించిన వారము అవుతామని అన్నారు. అనంతరం శాసనసభ్యురాలు రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఆషా స్వచ్ఛంద సంస్థ తరఫున కొన్ని సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు జరుపుతున్నామని, ఈ కార్యక్రమాల ద్వారా

మిగతా 2 లో...

## మంగాపురంలో విద్యుత్ వైర్ల చోరీ...!

- దొంగల భీభత్సవం...10 మంది రైతుల వైర్ల చోరీ



నేలకొండపల్లి, జులై 31 ప్రజాజ్యోతి: దొంగల బీభత్సవం సృష్టిస్తున్నారు... వ్యవసాయం సాగు సీజన్లో మోటార్ల విద్యుత్ వైర్ల ను చోరీ చేస్తున్నారు... దీంతో వ్యవసాయం పనులకు ఆటంకంగా మారుతుంది. ఏకంగా 10 మంది రైతులకు చెందిన వైర్ల ను చోరీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురం తండా లో శుక్రవారం తెల్లవారు జామున దొంగల భీభత్సవం చేశారు. గ్రామానికి చెందిన 10 మంది రైతుల వ్యవసాయ మోటార్ల వద్ద ఉన్న విద్యుత్ వైర్ల ను చోరీ చేశారు. గ్రామానికి చెందిన హుస్సేన్, తేజావత్ రఘు, గోబ్రియా, బిక్షం తదితర రైతులకు చెందిన మోటార్ల వద్ద విద్యుత్ వైర్ల ను గుర్తు తెలియని దొంగల ముఠా దొంగలించింది. రైతులు నారు మడ్లు పోసుకునేందుకు వెళ్లి చూడగా చోరీ చూసి అవాక్కయ్యారు. వైర్లతో పాటు మోటార్లు చోరీ జరిగిందోమోనని ఆందోళన చెందారు. సాగు పనులకు ఆటంకంగా మారుతుంది. దీంతో రైతులు పొలాల వద్ద జాగారం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం పైనంపల్లి లో ట్రాన్స్ ఫార్మర్స్ లో రాగి వైర్లు చోరీ చేశారు. మండలం లో విద్యుత్ మోటార్ల లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్నారు. దీంతో రైతులు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- భూసేకరణ, రీ సర్వే, ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి
- కల్లూరు రెవెన్యూ డివిజన్ లో భూ సమస్యల పరిష్కారంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, కల్లూరు జూలై 03 : ప్రజాజ్యోతి: అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను పారదర్శకంగా, త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని

మిగతా 2 లో...

## మండలంలో పలు గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు

(మొదటి పేజీ తరువాయి...)
గ్రామపంచాయతీ పరిధిలోని అనంతారమునకు బీటీ రోడ్డుకి కోటి 20 లక్షల రూపాయలు, బళ్ళు నగర్ తండా నుంచి వెంకిటియా తండకు 80 లక్షల రూపాయలు బీటీ రోడ్డు మంజూరు చేయించడం జరిగింది త్వరలో రోడ్డు నిర్మాణ పనులు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా, మండల నాయకులు, ఆ గ్రామ సర్పంచులు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు



(మొదటి పేజీ తరువాయి...)
జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి రెవెన్యూ డివిజన్ పరిధిలోని భూసేకరణ, రీ సర్వే, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రభుత్వ సంస్థలకు భూముల కేటాయింపు, ప్రజా మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. కల్లూరు మండలం చెన్నూరులో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు అప్రోచ్ రోడ్డు కోసం అవసరమైన సబ్ డివిజన్ సర్వే డేటా రికార్డు అందిన వెంటనే భూసేకరణ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. కల్లూరు పట్టణంలో నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భూమి కేటాయింపునకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని, నీటిపారుదల శాఖ నుంచి ఎన్ ఓసీ అందిన వెంటనే తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. తల్లాడ మండలంలో పలు గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న ఎన్ ఎస్ పీ భూములను ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు కావాలసిన ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ విస్తరణకు సంబంధించి సరిహద్దు సమస్యల పరిష్కారానికి సింగరేణి సంస్థ అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. కల్లూరు మండలం పేరువంచ ప్రభుత్వ పాఠశాల భవనాల పునర్నిర్మాణానికి డిజైన్లు సిద్ధమయ్యాయని, నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. బేతుపల్లి రీ సర్వేలో ప్రభుత్వ సర్వే నంబర్ల సరిహద్దుల నిర్ధారణ పూర్తయిందని తెలిపారు. అటవీ–రెవెన్యూ భూముల వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వేలు కొనసాగుతున్నాయని, ఇప్పటికే పలు గ్రామాల్లో సరిహద్దుల నిర్ధారణ పూర్తయిందని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడం, ప్రభుత్వ భూములను పరిరక్షించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సత్తుపల్లి, తల్లాడ, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు తహసీల్దార్ బ్రహ్మేశ్వర్, మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, విద్యాశాఖ అధికారి బి. పద్మ సర్వేయర్లు, రెవెన్యూ, ఇరిగేషన్, సింగరేణి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జూలై 4న శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జూలై 4న ఉదయం 9 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ దొడ్డి కొమురయ్య విగ్రహానికి పుష్పమాలంకరణ చేయ డం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సత్తుపల్లిని పచ్చల హారంగా తీర్చిదిద్దుతాను









(మొదటి పేజీ తరువాయి...)
పేద విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ,నోట్ బుక్స్ పంపిణీ, ఉచిత వైద్యం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని,ఈరోజు మా పాప చనిపోయిన రోజు కాబట్టి ఈ సేవా కార్యక్రమం చేయడం, ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో విద్యార్థులు హాజరు అవ్వటం, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేశారని తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందరి సమక్షంలో మొక్కలు నాటి, అక్కడి నుండి పాత సెంటర్ వరకు వేల మందితో భారీ ర్యాలీ తీసి,ప్రజలకు వన మహోత్సవం విషయంపై అవగాహన కలిగేలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎప్పుడో ఒకప్పుడు కాకుండా రెగ్యులర్ గా మనిషి కనీసం ఒక మొక్క నాటి దాని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, అప్పుడే పర్యావరణానికి ఎంతో కొంత మేలు చేసిన వారం అవుతామని, పిల్లలు విషయంలో తల్లిదండ్రులు దగ్గర నిర్లక్ష్యంగా ఉంటున్నారని, కనపడే ప్రత్యక్ష దైవం తల్లిదండ్రులని, ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకుని మంచిగా చదవాలని, సెల్ఫోన్ కొంతమేరకు మాత్రమే చూడాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్ తరాలకు ఓజోన్ పొర పూర్తిగా పాడవుతుందని, సింగరేణి సహాయ సహకారాలు అందించాలని,సత్తుపల్లిని పచ్చల హారంగా తీర్చిదిద్దుతామని, ఫారెస్ట్ అధికారులు సహకారం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. వారందరూ సక్రమంగా ఉంటే మంచి కార్యక్రమాలు చేయాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆశ స్వచ్ఛంద సంస్థ తరపున గత 15 సంవత్సరాలు నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని,విద్యార్థులకు మోటివేషన్ క్లాసెస్ ద్వారా మంచి ఎదుగుదల కనిపించిందని, భవిష్యత్తులో కూడా ఇంకా మంచి కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, కమిషనర్ నరసింహ,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, నీరజ చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, ఐదు మండలాల ముఖ్య నాయకులు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్ లు, వేల సంఖ్యలో విద్యార్థులు, వెల్ది జగన్మోహన్రావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు విరివిగా పాల్గొన్నారు.

## బేతుపల్లి రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రతి రైతుకు పూర్తి అవగాహన కల్పించి రీ సర్వే చేయాలి
- ప్రభుత్వ భూములు, రహదారులు, ప్రజా స్థలాల వివరాలు కోఆర్డినేట్లతో నమోదు చేయాలి
- సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ సమాంతరంగా కొనసాగాలి
- సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో చేస్తున్న రీ సర్వే అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



**సత్తుపల్లి జూన్03(ప్రజా జ్యోతి)** బేతుపల్లి రీ సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన భూ రికార్డుల తయారీ లక్ష్యంగా బేతుపల్లి గ్రామంలో చేపట్టిన రీ సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, బేతుపల్లి గ్రామంలో భూ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. ప్రతి రైతుకు రీ సర్వే ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించి, వారి సమక్షంలోనే పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. రీ సర్వే ద్వారా భూముల విస్తీర్ణాలు, హద్దులు, యాజమాన్య వివరాలను శాస్త్రీయ పద్ధతిలో నమోదు చేసి భూ రికార్డులను ఆధునికీకరించనున్నట్లు తెలిపారు.రీ సర్వే నిర్వహణ కోసం గ్రామంలో పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి బృందంలో ఒక సర్వేయర్ తో పాటు ఇద్దరు జీపీవోలు పనిచేస్తారని చెప్పారు. రైతు వేదికను కేంద్రంగా ఉపయోగించుకుని అక్కడే కంప్యూటర్ వ్యవస్థ ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను వెంటనే డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ ఓపీ) ప్రకారం ప్రతి దశను కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనలను పాటించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రభుత్వ భూము లు, రహదారులు, చెరువులు, కాలువలు, ప్రజా స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల స్థలాలను కోఆర్డినేట్లతో సహా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములకు సంబంధించి పంచనామాలు నిర్వహించి ఖచ్చితమైన రికార్డులు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి బృందం రోజుకు 50 నుంచి 60 ఎకరాల వరకు రీ సర్వే పూర్తి చేయాలని, పది బృందాలు కలిసి రోజుకు సుమారు 500 నుంచి 600 ఎకరాల వరకు సర్వే నిర్వహించేలా,కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించి, రైతుల సమక్షంలో భూ వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రతి రైతు పేరు, భూ విస్తీర్ణం, సరిహద్దులు, ఇతర వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడంతో పాటు ప్రతిరోజూ సర్వే పురోగతిపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సర్వే పూర్తయ్యే వరకు డేటా ఎంట్రీ, డిజిటల్ మ్యాప్ తయారీ ప్రక్రియ కూడా సమాంతరంగా కొనసాగాలని స్పష్టం చేశారు.రీ సర్వే వల్ల ఏ రైతు తన భూమి విస్తీర్ణాన్ని కోల్పోయే పరిస్థితి ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తిగా శాస్త్రీయ విధానంలో, పారదర్శకంగా జరుగుతుందని రైతులు అపోహలకు గురికావద్దని సూచించారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, రెవెన్యూ గ్రామ పరిధిలోని ప్రతి రైతును గ్రామ సభలకు ఆహ్వానించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకోవాలని అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి వివాదాలకు తావులేకుండా రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు.ఈ పరిశీలనలో సత్తుపల్లి తహసీల్దార్, సత్యనారాయణ, తిరుమలాయపాలెం తహసీల్దార్ విల్సన్, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాధిక్ ఆలీ జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు 15 డ్యూయల్ డెస్క్ ల విరాళం





**కల్లూరు, జూలై 03: ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి జీవితాంతం సేవలందించిన తోపుడు బండి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు స్వర్గీయ సాధిక్ ఆలీ 63వ జయంతి సందర్భంగా ఆయన సతీమణి ఉష కల్లూరు పట్టణంలోని శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థుల వినియోగార్థం 15 డ్యూయల్ డెస్క్ లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. రత్న మాధురి అధ్యక్షతన జయంతి కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి పి. పద్మ మాట్లాడుతూ సాదిక్ ఆలీ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తుదిశ్వాస వరకు కృషి చేశారని, ముఖ్యంగా బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ నీరజా ప్రభాకర్ మాట్లాడుతూ సాధిక్ ఆలీ ఆశయాలను కొనసాగిస్తూ ఉషా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కూడా ఆయన సేవా భావాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ డి మోహన్ నాయక్ మాట్లాడుతూ సాధిక్ ఆలీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన అకాల మరణం బాధాకరమన్నారు. ఆర్యవైశ్య జిల్లా మహాసభ అధ్యక్షుడు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ కరోనా కాలం నుంచి పేద విద్యార్థులకు సమాజానికి సాధిక్ ఆలీ అందించిన ఆర్థిక నైతిక సహాయం మరువలేనిదని కొనియాడారు. ఉష మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో సాధిక్ ఆలీ నిరంతరం పనిచేశారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని చెప్పారు ఇప్పటి పెనుబల్లి మండలంలోని రామచంద్ర రావు బంజారా పాఠశాలతో సహా కల్లూరు ఎంపియుపిఎస్ పాఠశాల కూడా సహాయమందించినట్లు తెలిపారు. జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం ఉషాను స్థానిక ప్రజా ప్రతినిధులు శాంతినగర్ పెద్దలు సన్మానించారు. పాఠశాలకు వుడెన్ ర్యాక్ అందించిన కంటిపూడి మేరమ్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డ్ కౌన్సిలర్ ఖమ్మం పాటి రాధా వీరయ్య మాజీ ఎంపీటీసీ కోడూరు కిరణ్ మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకట్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రాయల్ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె విజయ్ కుమార్ గుర్రాల సత్యానందం కె.వి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉస్మాన్ షేక్ ఉపాధ్యాయులు గుర్రాల సుధీర్ కుమార్ కిషోర్ దత్ తెల్లూరి భాస్కర రావు ఖమ్మంపాటి బా బురావు, మైసయ్య, జయమ్మ, గద్దల స మాధానం కంటిపూడి మేర మ్మ కోలేటి సంతోషం రావూరి కుమా రి అమర్లపూడి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలోఎస్కార్ట్ క్రేన్ ను ప్రారంభించిన జిఎం చింతల శ్రీనివాస్



**సత్తుపల్లి జూలై 3(ప్రజా జ్యోతి)** సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సుమారు రూ..22.69 లక్షల తో కొనుగోలు చేసిన 12 టన్నుల సామర్థ్యం గల ఎస్కార్ట్ క్రేన్ ను జె.వి.ఆర్ ఓసి లో లైట్ మోటార్ వెహికల్ సెక్షన్ లో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్విఆర్ ప్రహ్లాద్,ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్ , ఏరియా ఇంజనీర్ కె సో మశేఖర్ రావు,ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాసరావు, ఎస్ఓఎం బి రాజేశ్వరరా వు, మేనేజర్ (ఆపరేషన్స్ ),జి కళ్యాణ్ రామ్, సేఫ్టీ ఆఫీసర్, యస్ గోవింద్ ,ఎస్ ఇ (ఈ అండ్ యం )ముక్కా శ్రీను, డివైస్ ఇ ( ఈ అండ్ ఎం ) పి గోపి, కాలరీ ఇం జనీర్ జగదీశ్ , బ్రాంచ్ సెక్రటరీ ఏఐటియుసి ఎస్ సుధాకర్ , వైస్ ప్రెసిడెంట్ ఐఎన్టియుసి బి కోటేశ్వరరావు, సంక్షేమ అధికార్లు దారా కావ్య , కె శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా టూ వీలర్స్ మెకానిక్ ల డే



**కారేపల్లి, జులై 3, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో ప్రపంచ టూ వీలర్స్ మెకానిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రపంచ టూ వీలర్స్ మెకానిక్ ల డే సందర్భంగా సింగరేణి మండల టూ వీలర్స్ మెకానికల్ సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు పోతు శ్రీరాములు, సతీషుల ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి మెకానికుల డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మెకానికుల ఐక్యత వర్ధిల్లాలి, సింగరేణి మండలంలో నిరుపేదలైన మెకానికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి, ప్రభుత్వం లోను సౌకర్యం కల్పించి షెడ్ల నిర్మాణానికి సహకరించాలని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతు రవి, తిరుపతిరావు, సిహెచ్ రాంబాబు, షరీఫ్ మండల పరిధిలోని మెకానికులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ కేసులో నిందితురాలిని అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 15లక్షల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కేరళలోని త్రివేండ్రం పట్టణంలో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్ లో పరిచయమై ఆన్లైన్ లోఎనమ్ అసెట్ మేనేజ్మెంట్ పోర్టఫోలి లిమిటెడ్ కంపెనీ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 15 లక్షల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో “ 2లక్షల రూపాయిలు, అదేవిదంగా వివిధ రాష్ట్రాలలో 38 క్రైమ్ లింక్స్ కేసులలో సుమారు 3 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగిన అకౌంటు హోల్డర్ మరియు అడ్వకేట్ అయిన ఆర్యదాస్ శైలజ ,వయస్సు 34 సం: లు కేరళ లోని త్రివేండ్రం సిటీలో అరెస్టు చేసి ఖమ్మం కి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకొచ్చి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్ ఇన్స్పెక్టర్ రవి కుమార్,ఎస్సైలు రంజిత్ కుమార్ ,విజయ్ కుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ఘనంగా సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి జూలై03(ప్రజా జ్యోతి )**సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కొత్తూరు గ్రామంలో ఘనంగా ఏర్పాటు చేశారు. సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. వారు మాట్లాడుతూ మండ ల పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత పుట్టిన రోజు వేడుక జరుపుకోవ డం ఆనందకరమని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకుని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అందుకొని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్ రావు,కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, వార్డు మెంబర్లు ఉన్నారు.

## ఘనంగా మెకానిక్ ల దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి జూలై03(ప్రజా జ్యోతి )**పట్టణంలోని ద్విచక్ర వాహన మెకానిక్ సత్తుపల్లి మోటర్ సైకిల్ మెకానికల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు భాస్కర, కార్యదర్శుల బాజీ ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. అనంతరం కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేసుకొని ఒకరికొకరు మెకానిక్ లు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం ఏకతాటిపై ఉండి సమస్యలను పరిష్కరించుకుందామని, ప్రజా ప్రతినిధుల అండదండలతో ఆటోనగర్ ఏర్పాటు చేసుకుందామని, తారతమ్యాలు లేకుండా ఏకతాటిపై మన యూనియన్ నడుపుకుందామని వివరించారు. ఈ కార్యక్రమంలో హకీమ్,శ్రీను,ప్రసాద్,మురళి,శివ ,మీరా,రవి,ముస్తఫా,శ్రీకాంత్,అజార్, కమల్ నాయక్,శేఖర్,రామ కృష్ణ,రహీం,చక్రి, నభి, సాయి,అబ్దుల్లా,పూరేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారం స్వీకరిస్తున్న బి ఎల్ ఓ రాజేశ్వరి



**బోనకల్, జులై 3(ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సర్" ప్రక్రియ జూన్ నెల 25వ తారీకు నుండి ప్రారంభమైనది. బి ఎల్ వో లు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ అప్లికేషన్లను ఓటర్లకు అందజేశారు.బోనకల్ గ్రామానికి చెందిన భాగం సంఖ్య 115లో ఓటర్ బిల్లా విశ్వనాథం పూర్తి చేసిన ఎన్యుమరేషన్ అప్లికేషన్ ని శుక్రవారం బి ఎల్ ఓ కోల రాజేశ్వరి కి బిల్లా విశ్వనాథం అందజేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓ కోలా రాజేశ్వరి మాట్లాడుతూ... శుక్రవారం పూర్తిచేసిన మొట్టమొదటి ఎన్యుమరేషన్ అప్లికేషన్ స్వీకరించామని, అప్లికేషన్లు అందజేయటానికి ఈనెల 24వ తారీకు చివరి రోజు అని మిగతా ఓటర్లందరూ కూడా సాధ్యమైనంత త్వరగా ఎన్యుమరేషన్ అప్లికేషన్లు అందజేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో 114 బి ఎల్ ఓ యార్లగడ్డ రమాదేవి, తెల్లాకుల శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ క్లర్కు మంద నాగరాజు, ధరావత్ బాలకృష్ణ, తోటపల్లి శ్రీను, అంతోటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్ల పండుగ ఘర్షణలో ఒకరిపై కేసు నమోదు

**బోనకల్ ,జులై 3 (ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో గత నెల 27వ తేదీన పీర్ల ఊరేగింపులో ఘర్షణ జరిగింది. జరిగిన ఘర్షణ సంఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు బోనకల్ ఎస్సై మాచినేని రవి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ముష్టికుంట్ల గ్రామంలో గత నెల 27వ తేదీన ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన షేక్ మైబులిపై షేక్ జావీద్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. దీంతో బాధితుడు మైబులి స్థానిక పోలీస్ స్టేషన్ లో షేక్ జావీద్ పై ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించి జావిద్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# 28వ వార్డుకు త్రాగునీటి సమస్య పరిష్కారం

- కౌన్సిలర్ చొరవతో ప్రారంభమైన మంచినీటి పైప్‌లైన్ పనులు
- 300 మీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు.. ప్రజల్లో హర్షం





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న 28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు మరో కీలక హామీని కార్యరూపంలోకి తీసుకొచ్చారు. వార్డులో చాలాకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించి, మున్సిపల్ అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ పైప్‌లైన్ ఏర్పాటుకు చొరవ తీసుకోవడంతో శుక్రవారం పనులు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు శాబాద్ నగర్ ఆర్చి వద్ద కౌన్సిలర్ దండి రంగారావు కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఆర్చి నుంచి ముత్యాలమ్మ ఆలయం వరకు సుమారు 300 మీటర్ల మేర కొత్త మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులు పూర్తయితే ఆ ప్రాంత ప్రజలకు తాగునీటి ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్ దండి రంగారావు మాట్లాడుతూ... ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం నా బాధ్యత అన్నారు. వార్డులో ఎక్కడ నీటి సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు. మిషన్ భగీరథ నీరు అందని ప్రాంతాలకు కూడా పైప్‌లైన్ విస్తరణ కోసం కృషి చేస్తాను అని తెలిపారు.కౌన్సిలర్ చొరవతో ఎట్టకేలకు పైప్‌లైన్ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచినీటి సౌకర్యానికి నిధులు మంజూరు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏర్పాటుకు సహకరించిన కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి కౌన్సిలర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలపై స్పందిస్తూ అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్న దండి రంగారావును పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు శాబాద్ చిన్న సైదిరెడ్డి, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ మనోహర్ బాబు



**చింతకాని జులై 03 ప్రజాజ్యోతి :** చింతకాని గ్రామ బిజెపి నాయకులు చెన్నూరి నాగచారి కుమార్తె అయిన లక్ష్మీ సౌజన్య, మహేష్ దంపతులను ఆశీర్వదించిన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు. అనంతరం నూతన వస్త్రాలు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వాందించిన్నారు.గ్రామ వార్డు మెంబర్లు పొనుగోటి బాబు, కిలారు బాబురావు,గ్రామ నాయకులు బంధం నాగేశ్వర రావు, షేక్ జానిమియా,చింతల సైదులు, పొనుగోటి ప్రసాద్ పాల్గొన్నారు.

# కల్లూరు అభివృద్ధికి రూ. కోట్లు 11వ వార్డులో సీ సీ రోడ్డు పనులు ప్రారంభం

**కల్లూరు, జూలై 03: ప్రజా జ్యోతి** కల్లూరు నూతన మున్సిపాలిటీ అభివృద్ధి పనులు వేగమంతమయ్యాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ ప్రత్యేక కృషితో మంజూరైన రూ. 15 కోట్లు నిధుల తో పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం 11వ వార్డులో నూతన సీ సీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ సాయి



కృష్ణారెడ్డి అధికారులు ప్రజాప్రతినిధులతో కలసి శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో కల్లూరు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మంజూరైన రూ. 15 కోట్లతో అన్ని వార్డుల్లో దశలవారీగా రోడ్లు డ్రైనేజీలు మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణా రెడ్డి, కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు, బీరవల్లి మాధవ, మహమ్మద్ ఇస్మాయిల్, భూక్యరాంబాయి, దాసరి సుధారాణి, కల్లూరు మండలం అధ్యక్షులు పోట్రు అర్జునరావు పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, యూత్ అధ్యక్షులు అల్లకుంట నరసింహారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు అంకిరెడ్డి సత్యనారాయణ, యాస శ్రీకాంత్, గురవయ్య వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వందనంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



**చింతకాని జులై 03 ప్రజాజ్యోతి :** ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలం వందనం గ్రామాన్ని ట్రైనీ కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. గ్రామంలో కొనసాగుతున్న ఓటరు నమోదు, మార్పులు–చేర్పులు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను సేకరించాలని, ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బీఎల్‌వోలకు సూచించారు. ఓటరు జాబితా సవరణలో పారదర్శకత పాటిస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ట్రైనీ కలెక్టర్, ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నా లేదా కొత్తగా పేరు నమోదు చేయించుకోవాల్సి ఉన్నా వెంటనే బీఎల్‌వో లను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ప్రజలు కూడా ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములై సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వందనం గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు,గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,బీఎల్‌వోలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**కారేపల్లి, జూలై 3, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ కుమార్తె శిరీష –సురేందర్ల వివాహము శుక్రవారం నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భానోత్ రామ్మూర్తి, జిల్లా నాయకురాలు పగడాల మంజుల, విష్ణువర్ధన్ రెడ్డి ,అడ్డగోడ ఐలయ్య ,సర్పంచులు మేదర వీర ప్రతాప్ టోనీ, మోతి వీరస్వామి , పూసం ఎల్లయ్య, బానోతు హీరాలాల్, భూక్య లాలు, కడియాల సుధాకర్ తదితరులు పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించారు.



# మంత్రి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

- చారిత్రక ప్రదేశం ఏం పాపం చేసుకున్నామండి
- హైవే పై వాన నీరంతా పంట పొలాల్లోకి వస్తుంది
- “రెండేళ్లగా సాగు చేయకుండా వదిలేసిన రైతులు





**నేలకొండపల్లి, జులై 3 ప్రజా జ్యోతి:**కోదాడ–ఖమ్మం హైవే సమస్యల పై రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం, ఆచార్లగూడెం, నేలకొండపల్లి పలు చోట్ల ఎన్.హెచ్. అధికారులు పర్యటించారు. చారిత్రక ప్రదేశం కలిగిన నేలకొండపల్లి కి ఎంట్రీ, ఎగ్జిట్ , లేకపోవటం వలన పర్యాటకులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. చారిత్రిక ప్రదేశం లో ఉన్న నేలకొండపల్లి ప్రజలు ఏం పాపం చేసుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంట్రీ.. ఎగ్జిట్ తప్పకుండా ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, సోమనబోయిన సాయినవీన్, సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు ఏటుకూరి రామారావు, అబ్దుల్ నబీ, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు పసుమర్తి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. లేని పక్షంలో అవసరమైతే ఢిల్లీలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వారిని కలిసి ఫిర్యాదు లోని అంశాల పై చర్చించారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో చూపించారు. సర్వీస్ రోడ్డు వెంట డ్రైనేజీ కట్టకపోవటంతో రోడ్డు పై వచ్చే వరద అంతా పంట పొలల్లోకి చేరి పంట నాశనం అవుతుందని...దీంతో గత రేండెళ్ల గా సాగు చేయకుండా రైతులు మానేశారని పసుమర్తి శ్రీనివాస్ వారికి వివరించారు. పలుమార్లు అధికారుల కు చెప్పినా పట్టించుకోకుండా రైతుల పట్ల వివక్ష చూపుతున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. సమస్యలపై పూర్తి స్థాయిలో ఆరా తీశారు. వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నివేదిక ను జాతీయ రహదారి అధారిటీ ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.